01ATP19_01ATP19.qxd 19-04-2023 PM 11:35 Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 20 ఏప్రిల్ 2023 పేజీలు : 04


# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ - ఎమ్మెల్యే సిద్దారెడ్డి



ఇఫ్తారు ప్రార్థనల్లో ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**కదిరి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

పవిత్ర రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీక అని కదిరి ఎమ్మెల్యే డా.పి.వి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాత్రి మున్సిపల్ పరిధిలోని మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఆధ్వర ంలో ముస్లిం మైనార్టీలకు ఇఫ్తారు విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ పెద్దలు, మైనార్టీ నాయకులు, వక్ఫ్‌బోర్డు చైర్మన్, మున్సిపల్ చైర్‌పర్సన్



ఇఫ్తారు విందులో పాల్గొన్న ముస్లిం మైనార్టీ నాయకులు

పాల్గొన్నారు. తొలుత మత పెద్దలు ఖురాన్ పఠనంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రంజాన్ మాసం విశిష్టతపై పలువురు ఉపన్యసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దైవరాధన, ఆధ్యాత్మిక చింతన, క్రమ శిక్షణ, దాతృత్వానికి రంజాన్‌మాసం ఉపకరిస్తుందన్నారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, సోదరభావం, ప్రేమను పెంపొం దిస్తాయ న్నారు. ప్రతి ఒక్కరూ అల్లాహ్ అనుసరించిన మార్గంలోనే నడవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అన్ని విధాలా అండగా నిలుస్తూ సంఓ ఏమ పథకాలు అమలు చేస్తోందన్నారు. 2024 లో ముఖ్యమంత్రి జగన్‌కు అండగా నిలిచి మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నీసా సాధి క్, వైస్ చైర్మన్లు, వక్ఫ్‌బోర్డు చైర్మన్, వివిధ శాఖల చైర్మన్‌లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, అధికారులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



రైటప్ : ఎమ్మెల్యే : కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

**తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 31వవార్డులో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం నుండి ప్రజలకు అందుతున్న పథకాలను రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించడంతో పాటు వారి సమస్యలు తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తే

# గుర్తింపు రద్దు చేస్తాం

**- కార్పొరేట్-ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు ఆర్ఐవో హెచ్చరిక**



జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన పత్రికా ప్రకటన

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలు కార్పొరేట్-ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా ముంద స్తు అడ్మిషన్లు నిర్వహిస్తు న్నారని ఈనెల 19న వార్త దినపత్రికలో కార్పొరేట్ -ప్రైవేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు...! అనే శీర్షికతో కథనం ప్రచురి తం అయ్యింది. ఈ కథనానికి ఉమ్మడి అనంతపురం జిల్లా ఆర్ఐవో సి.సురే ష్ బాబు స్పందించి ప్రతికా పత్రకటన

**వార్త ప్రభావం**

విడుదల చేశారు. కొత్త విద్యా సంవ త్సరము 2023 -24నకు సంబంధించి అడ్మిషన్ ప్రక్రియ ఇంకా మొదలవ్వలేదు. ఇంటర్మీ డియట్ బోర్డు వారు అందుకు సంబంధించిన ఉత్తర్వులు ఇంకా వెలువరించలేదు. అవి వచ్చిన తరువాత అందుకు అనుగుణంగా అన్ని జూనియర్ కళాశాలలు అడ్మిషన్లు చేపట్టాలి. అయితే కొన్ని కళాశాలలు నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టి అప్పుడే విద్యార్థులను ప్రలోబ పెడుతున్నాయని వార్త దినపత్రికలో వచ్చిన వార్తలను ఉద్దేశించి అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు పత్రికా ముఖంగా హెచ్చరికలు జారీ చేశారు. ఏ ఒక్కరైనా బోర్డు నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినా లేక అందుకు తావి చ్చేలా అడు గులు వేసినా వెంటనే సదరు కళాశాలలకు ఎడ్యుకేషన్ యాక్టు ప్రకారంగా జరిమానా విధించడమే కాకుండా వారి గుర్తింపు రద్దు చేసే విషయాన్ని పై అధికారులకు తెలియజేయడం జరుగుతుంది. కాబట్టి కళాశాలలు అన్ని నిబంధనలను పాటించాలని, వాటిని ఉల్లంఘించి దండనకు గురి కావద్దన్నారు. విద్యార్థు లు, వారి తల్లిదండ్రులకు కూడా తెలియజేయునది ఏమంటే కళాశాలల ప్రలోబాలు-ఒత్తిళ్లకు భయపడి హడావుడిగా వారి వారి పిల్లల భవిష్యత్తుని నిర్ణయిం చవద్దని, ఇంటర్మీడియట్ బోర్డు నిర్ణయించ బోవు తేదీల లో చేపట్టబోయే అడ్మిషన్లలో వారి వారి పిల్లలను జూనియర్ కళాశాలల్లో చేర్చాలని ఆర్ఐవో కోరారు.

# ఘనంగా ఇఫ్తారు విందు

## మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తారు విందు : జిల్లా కలెక్టర్ గౌతమి

## మైనార్టీలకు గుర్తింపును ఇచ్చిన ఘనత సీఎం జగన్‌దే : అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి






**అనంతపురం సిటీ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తారు విందు నిలుస్తుందని, అలాంటి కార్యక్రమంలో తొలిసారి అధికారిక కార్యక్రమంలోపాల్గొనడం ఆనందంగా ఉందని జిల్లాకలెక్టర్ గౌతమి పేర్కొన్నారు. నగరంలోని పోలీస్ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం జిల్లా మైనార్టీ శాఖ అధ్వర్యంలో అధికారిక ఇఫ్తారు విందులు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమి, అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎంపి తలారి రంగయ్య, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, నగర మేయర్ మహ్మద్ వసీం, రాష్ట్ర ఉర్దు అకాడమీ చైర్మన్ నదీం అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రంజాన్‌మాసంలో నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు పాటించడం గొప్ప విషయమన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా అనంతపురం నగరం నిలుస్తోందని, అదే స్పూర్తితో రంజాన్ వేడుకలను నగరంలో నిర్వహించుకోవాలని సూచించారు. పండుగలు ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీలకు గతంలో దివంగత నేత వైఎస్ఆర్ నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుర్తింపును ఇస్తున్నారన్నారు. గతంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 4 శాతం రిజర్వేషన్ అందించడం వల్ల ఎందరో ముస్లిం యువత ఉన్నతస్థాయిలో ఉన్నారన్నారు. ఇదే స్పూర్తితో నేడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ ప్రాధాన్యత కల్పించడంతోపాటు ఉర్దును అధికార భాషగా ప్రకటించడం, సబ్‌ప్లాన్ ద్వారా మైనార్టీలకు నిదులు అందించడం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఆల్‌మేవా నాయకులు షేక్షావలి, జీలాన్‌తోపాటు పలువురు కార్పొరేటర్లు, మైనార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు ఇఫ్తారు విందులో పాల్గొని అనంతరం ముస్లిం మైనార్టీలకు ఇఫ్తారు విందును వడ్డించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక దువాలో నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# ఫిష్ ఆంధ్రాలో విద్యావంతులు చేపలు అమ్ముకోవాలా..?

**అనంతపురం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త బ్యూరో**

ఫిష్ ఆంధ్ర ఏర్పాటు చేయడంతో విద్యావంతులు పట్టభద్రులు చేపలు అమ్ముకోవాలాని గుంతకల్లు నియోజకవర్గానికి చెందిన పిజెఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి ధ్వజమెత్తారు. వైఎస్ఆర్ జగన్‌మోహన్‌రెడ్డి గత 10 సంవత్సరాల నుంచి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్నప్పటికీ నిరుద్యోగులకు ఉద్యోగాలు కలి ్పంచలేక ఫిష్ ఆంధ్ర ఇండస్ట్రీ వద్ద ఇండస్ట్రీ అని ఏర్పాటు చేసి విద్యా వంతులను పట్టభద్రులను చేపలు అమ్ముకోవడానికి ట్రైనింగ్ తీసుకుని ఎలా అమ్మాలి ఎన్ని రకాల చేపలు ఎలా మ్మాలి ఎలా పిలవాలి అని శిక్షణ వైసిపి ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి, వైసీపీ ప్రభుత్వం ఇవ్వబోతోంది మరి అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారా అని పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. విద్యా వంతులందరూ ఎలా ముందుకు తీసుకెళ్లాలి ఎంత మందికి ఈ ఫిష్ ఆంధ్రాలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయో మీరే పరీక్షించుకోవాలన్నారు. విద్యా వంతులు పట్టభద్రులందరూ చేపలు అమ్ముకోవడానికి ట్రైనింగ్ తీసుకుని ఎలా అమ్మాలి ఎన్ని రకాల చాపలు అమ్మాలి ఏ విధంగా అమ్మాలి ఎలా పిలవాలని వెంకటరామిరెడ్డి, వైసీపీ ప్రభుత్వం శిక్షణ ఇవ్వబోతోంది మరి అందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారా లేదా, నారా చంద్రబాబునాయుడు ఉమ్మడి అనంతపురం జిల్లాలో కియా



టిడిపి నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

ఫ్యాక్టరీ తెచ్చి కొన్ని వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. పాలిచ్చే గేదని విడిచిపెట్టి దున్నపోతును ఎంచుకున్న ఇప్పటికైనా ఆలోచిస్తారా లేదా అని వారు మనసులకే వదిలేస్తున్నానన్నారు. గుంతకల్లు నియోజకవర్గంలో మూతబడిన స్పిన్నింగ్ మిల్ అధికారంలోకి వస్తేనే స్పిన్నింగ్ మిల్ ఎలా విధిగాకొనసాగుతుందని వెంకటరామిరెడ్డి 10 సంవత్సరాల క్రితం హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్న స్పిన్నింగ్ మిల్ ఓపెన్ చేయించలేకపోయారన్నారు. ఉద్యోగాలు లేక కొంత మంది వలసలకు వెళ్లారు. కొంత మంది ఆత్మాభిమానాలు చంపుకుని పని చేస్తున్నారు. కొంత మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇంకొంత మంది దొంగలుగా మారి స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలో ఉండి ఉంటే ఇప్పటికే ఎన్నో ఉద్యోగ అవకాశాలు కల్పించే వారన్నారు. ప్రత్యేక హోదా తెస్తామని జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇంత వరకు ప్రత్యేక హోదా మాట ఎత్తిన పాపాన పోలేదన్నారు. ఉద్యోగాలు ఇవ్వండి మహా ప్రభువు అంటే చేపలు అమ్ముకునే వాటిలో ఉద్యోగాలు కల్పించడం ఏంటి అని ఎద్దేవా చేశారు. గత నాలుగు సంవత్సరాలలో ఒక ఇల్లు కట్టిన పాపాన కూడా పోలేదన్నారు. నారా చంద్రబాబునాయుడు ఆధ్వర ్యంలో కొన్ని లక్షల ఇల్లు పూర్తి చేశారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇంత వరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదన్నారు. ఏపి అభివృద్ధి చెందాలంటే ఒక్క నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని అన్నారు. అందుకనే ఎమ్మెల్సీ ఎలక్షన్లలో టిడిపి పట్టభద్రులకు పట్టం కట్టారన్నారు. జరగబోయే ఎలక్షన్లలో కూడా టిడిపినే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# బెంగుళూరులో ఎన్.రఘువీరారెడ్డి ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎన్.రఘువీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు




**అనంతపురం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి బుధవారం బెంగుళూరులో ఎన్నికలప్రచారం నిర్వహించారు. బెంగుళూరులోని పద్మనాభ నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి రఘునాథనాయుడు విజయవం కోసం వీధివీధి తిరిగి ఎన్నికలప్రచారం నిర్వహించారు. ప్రస్తుత ఎన్నికలోల కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని, బీజెపి అభ్యర్థిని ఓడించి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు.

# పెద్ద ఎక్కలూరులో జెసి దివాకర్, జెసి అస్మిత్ పర్యటన




పెద్ద ఎక్కలూరులో పర్యటిస్తున్న జెసి దివాకర్‌రెడ్డి, జెసి అస్మిత్‌రెడ్డిలు

**అనంతపురం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త బ్యూరో**

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తాడిపత్రి నియోజకవర్గం పెద్దపప్పూరు మండలంలోని పెద్ద ఎక్కలూరు గ్రామంలో మాజీ మ ంత్రి జెసి దివాకర్‌రెడ్డి, తాడిపత్రి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి బుధవారం పర్యటించి ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు.

## రికార్డులన్నీ డిజిటల్ చేయాలి

సచివాలయ ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలి : జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

## మోతుకపల్లిలో మా నమ్మకం నువ్వే జగన్

హిందూపురం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



సంక్షేమప్రతులు అందచేస్తున్న మారుతిరెడ్డి

హిందూపురం మున్సిపాలిటీ 21వ వార్డు మోతుకపల్లిలో ఎస్‌సి కాలనీలో బుధవారం ఆవార్డు కౌన్సిలర్ మారుతి రెడ్డి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్, తదితరులు ఇంటింటికి వెళ్లి సంక్షేమ ప్రతులు అందచేసి పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## బసవేశ్వర జయంతికి విరాళం

హిందూపురం టౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



విరాళం అందచేస్తున్న కొండూరు మల్లికార్జున

ఈ నెల 23వతేదీన జరగనున్న బసవేశ్వర జయంతి ఉత్సవాలకు మార్కెట్‌యార్డు మాజీచైర్మన్, వీరశైవ వంఘం ముఖ్య సలహాదారుడు కొండూరు మల్లికార్జున బుధవారం 10,116 రూపాయలను విరాళం గా వీరశైవ సంఘం సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా వీరశైవసంఘం అధ్యక్షులు వీరభద్రప్ప, కార్యదర్శి ఉమేష్, సురేష్, రమేష్‌లు కొండూరు మల్లికార్జునకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

-200 కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ



రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న దృశ్యం

గోరంట్ల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లిం సోదరులు రంజాన్ పండుగను జరుపుకోవడం మత సామరస్యానికి ప్రతీక. రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం లు సంతోషంగా పండుగ జరుపుకోవాలని సమాజసేవకుడు ఉమర్‌ఖాన్ ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో తనకున్న దానిలో పేద ముస్లింలకు సాయం అందించాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం అందిస్తున్నారు. ఈ ఏడాది కూడా 9 రకాల సరుకులను దాదాపు 200 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు బుధవారం ఉమర్ కుటుంబసభ్యులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉమర్‌ఖాన్ మాట్లాడుతూ అల్లా చూపిన మార్గంలో పయనించి ఆకలి లేని ప్రపంచాన్ని స్థాపించాలన్నదే రంజాన్ మాసంలో పాటించే కఠోర ఉపవాసదీక్షలకు పరమార్థమని, ప్రతి ఒక్కరు సేవాభావంతో తనకున్న దానిలో కొంతవరకైనా సాయం చేసే గుణం అలవాటు చేసుకోవాలని ఆయన తెలియచేశారు.

## వాహనాల బహిరంగవేలం



వేలం నిర్వహిస్తున్న దృశ్యం

గోరంట్ల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి మాధవరెడ్డి, పెనుకొండ డిఎస్‌పి హుస్సేన్‌పీరా ఆదేశాల మేరకు సెబ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ స్థానిక సిఐ సుబ్బరాయుడు, సెబ్ సిఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పోలీసుస్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన ఒక ఆటో, 30 ద్విచక్రవాహనాలకు వేలం నిర్వహించారు. ఇందులో 6 లక్షల 12 వేల 500 రూపాయలు రాగా జిఎస్‌టి ఒక లక్ష 10 వేల 250 రూపాయలు వచ్చిందని మొత్తం 7,22,750 రూపాయల ఆదాయం వచ్చినట్లు సిఐ తెలిపారు.

## గ్రంథాలయం తనిఖీ

చిలమత్తూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



రికార్డులను తనిఖీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని బుధవారం గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. 15 సంవత్సరాల నుండి గ్రంథాలయానికి రావాల్సిన బకాయి గురించి ఇఒఆర్‌డి సుభాషినితో మాట్లాడడం జరిగింది. ఇఒఆర్‌డి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే గ్రంథాలయానికి రావాల్సిన బకాయిలు పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడి చెల్లిస్తామని తెలిపారు. రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

## తహశీల్దారు కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

గుడిబండ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

గుడిబండ మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం ఆవరణంలో తహశీల్దారు నాగభూషణ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ.. వేసవిలో ఎండలు ఎక్కువగా ఉండడంతో కార్యాలయానికి వచ్చి వెళ్లే ప్రజలకు అనుకూలంగా చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు మహబూబ్‌పీరా, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌మహ్మద్ బిలాల్, విఆర్‌ఓలు త్యాగరాజు స్వామి, నరసింహమూర్తి, వలిసాబ్ తదితర తహశీల్దారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కియా పరిశ్రమలో సేఫ్టీ ఎక్స్‌పీరియన్స్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం



సమాధాన నివారణపై పరిశీలిస్తున్న దృశ్యం

పెనుకొండ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

కియా కార్ల పరిశ్రమలో వర్క్‌ప్లేస్ సేఫ్టీ ప్రాక్టీసెస్, ప్రొసిజర్స్‌పై వర్చువల్, ప్రాక్టికల్ లెర్నింగ్ సెంటర్ సేఫ్టీ ఎక్స్‌పీరియన్స్ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రభుత్వ పరిశ్రమల డైరెక్టర్ చంద్రశేఖర్ వర్మ బుధవారం ప్రారంభించారు. కియా ఇండియా ఎంపిడిఓ, సీఈఓ తేజిన్ పార్క్, కేశవులు, కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కబ్డాంగ్ లీ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ.. సురక్షితమైన కార్యక్రమానికి నిర్మించడంలో కియా ఇండియా చొర అభినందనీయమన్నారు. ఈ లెర్నింగ్ సెంటర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటిదన్నారు. ఇతర పరిశ్రమలకు ఉదాహరణగా ఉంటుందన్నారు. భద్రత నిర్వహణకు జీరో టాలరెన్స్ కీలకమని, సంఘటనల అంచనా కోసం సెంటర్‌లో వర్చువల్ రియాలిటీ అనుభవాన్ని ఉపయోగించడం ఎంత ఉపయోకగరమన్నారు. కియాలో పనిచేసే ఉద్యోగులకు సహాయపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెజిన్ పార్క మాట్లాడుతూ.. భద్రతా అనుభవ శిక్షణా కేంద్రం సభ్యులందరికీ ప్రత్యేకంగా ప్రత్యక్ష, వర్చువల్ భద్రతా అభ్యాసాన్ని అందించడం ద్వారా భద్రతా నియంత్రణను క్రమబద్ధీకరించడానికి నింతర అభివృద్ధి ప్రణాళికలో ఒక భాగమన్నారు. ఈ ఆచరణాత్మక శిక్షణ వారి అభ్యాస అనుభవాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుందన్నారు. భద్రతా అనుభవ శిక్షణా కేంద్రం 2750 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించామని 16 రకాల భద్రతా మాడ్యూళ్లలో నిజసమయ అనుభవాన్ని అందిస్తుందన్నారు. ఉద్యోగంలో సురక్షితంగా ఉండటానికి అవసరమైన నైపుణ్యాలను అందిస్తూ ప్రమాదాలు ముందుగానే పసిగట్టి నివారణఖు సూచనలిస్తుందన్నారు.

## కలుషిత నీటితో ఇబ్బందులు పడుతున్నాం



కలుషిత నీరు వస్తున్న దృశ్యం

అగళి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఇరగేపల్లి గ్రామంలో పంచాయితీ ప్రజలకు అందించే నీరు కలుషితంగా వస్తోందని గ్రామస్తులు రమేష్ తదితరులు తెలిపారు. పంచాయితీ ప్రజలకు సరఫరా చేస్తున్న నీటి పైపు ఎక్కడో పగలడంతో ఆ నీరు కలుషితంగా వస్తోందని, దీనిని మరమ్మత్తు చేయించడానికి 8 చోట్ల ఇప్పటికే తవ్వి పరిశీలించినట్లు సర్పంచు లక్ష్మమ్మ లింగరాజు తెలిపారు. పంచాయితీ ప్రజలకు కలుషిత నీరు అందుతోందని, సత్వరమే పగిలిన పైపును మరమ్మత్తు చేయాలని ప్రభాతవార్త కార్యదర్శి దృష్టికి తీసుకుపోగా సమస్యను సత్వరమే పరిష్కరిస్తామని కార్యదర్శి వేణు ప్రభాతవార్తతో తెలిపారు.

## సచివాలయాల నోడల్ ఆఫీసర్ విస్తృత పర్యటన



అగళి సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న దృశ్యం

అగళి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా సచివాలయాల నోడల్ ఆఫీసర్, డిఆర్‌డిఓ (డివిజనల్ లెవెల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) శివారెడ్డి అగళి మండలంలో విస్తృతంగా పర్యటించారు. అల్లికెర, ఇనగలూరు, మధూడి, నర్సాంబూది, ఆర్‌జి.హళ్లి, అగళి సచివాలయాలను సుడిగాలి పర్యటన చేశారు. అగళి సచివాలయంలో సిబ్బంది వివరాలను, పనితీరును అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో ఉన్న సమస్యలను కార్యదర్శులు వేణు, ఫణికుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. సచివాలయాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు సచివాలయాల్లో ఆధార్‌కేంద్రాల పనితీరు గురించి వివరంగా తెలుసుకున్నారు. ఈ పర్యటన వెంట ఎంపిడిఓ నరేంద్ర కుమార్ ఉన్నారు.

## మైరాడ భవనాన్ని పంచాయితీకి అప్పగిస్తారు

- మైరాడ చైర్మన్ ఫెర్నాండేజ్ అప్పగింత కార్యక్రమానికి హాజరవుతారు: కార్యదర్శి వేణు

అగళి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

కొన్ని దశాబ్దాలుగా అగళి కేంద్రంగా మైరాడ కార్యాలయం పేద ప్రజల అభివృద్ధికి, విద్యార్థుల అభివృద్ధికి అటు యువత, ఇటు రైతు అని తేడా లేకుండా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి చేయూతనందించింది. మైరాడ కార్యాలయం నిర్వహణకు ఇరిగేపల్లి సమీపంలో పెద్ద రాతి భవనాన్ని నిర్మించారు. విద్య, వైద్యం, పొలాల్లో చెక్‌డ్యాంల నిర్మాణం, గట్లు వేయడం, స్వావలంభన కోసం మహిళా సంఘాలకు రుణాలు అందించడం, ద్వాక్రా గ్రూపుల మాదిరి మహిళా గ్రూపులు ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి వేల కోట్ల రూపాయలను ఈ ప్రాంత అభివృద్ధికి మైరాడ స్వచ్ఛంద సంస్థ ఖర్చు పెట్టింది. విదేశాల్లో ఉన్న ధనవంతులు ఈప్రాంతంలో ఉన్న వెనుకబడిన కుటుంబాలను దత్తత తీసుకుని వారి అభివృద్ధికి మైరాడ సంస్థ కృషి చేసింది. గత పదేళ్లుగా ఆ సంస్థ పని చేయడం లేదు. కార్యాలయం వృథాగా పడి ఉంది. కావున సదరు కార్యాలయాన్ని పంచాయితీకి అప్పగించడం కోసం బెంగుళూరు నుంచి మైరాడ సంస్థ చైర్మన్ ఫెర్నాండేజ్, మాజీ కర్ణాటక చీఫ్ సెక్రెటరీ విజయ్‌కుమార్‌తోపాటు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి కూడా ఈ కార్యక్రమానికి హాజరు అవుతారని కార్యదర్శి వేణు తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు ఇరిగేపల్లి మైరాడ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

## నేడు ఉచితకంటివైద్యశిబిరం

చిలమత్తూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎస్‌ఎస్‌వైవిఎన్ పాఠశాలలో గురువారం ఉదయం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా శ్రీసాయియేసు విద్యానికేతన్ స్కూల్, మిథున్ టెక్నాలజీస్ వారి సహకారంతో ఈ వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా హాజరైన వారికి శంకర కంటి ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు భాస్కర్‌రెడ్డి, బాలాజీరెడ్డి, నరసింహారెడ్డిలు తెలియచేశారు.

## పేకాటస్థావరాలపై దాడులు

గోరంట్ల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

మండలంలోని మల్లాపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు బుధవారం సిఐ సుబ్బరాయుడు తన సిబ్బందితో కలిసి పేకాటస్థావరాలపై దాడి చేసి పేకాట ఆడుతున్న ఆరు మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 5,200 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## పంచాయితీ అభివృద్ధి కార్యదర్శుల బాధ్యతగా పని చేయండి

- ధర్మవరం డివిజన్ పంచాయితీ అధికారి శివకుమారి



మాట్లాడుతున్న డిఎల్‌పిఓ శివకుమారి

కనగానపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

పంచాయితీ అభివృద్ధికి పంచాయితీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా పని చేయాలని ధర్మవరం డివిజనల్ పంచాయితీ అధికారి శివకుమారి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శివకుమారి మాట్లాడుతూ.. పంచాయతీ అభివృద్ధిలో భాగంగా హౌస్ టాక్స్, నాన్ ట్యాక్స్ గ్రామాల్లో ప్రస్తుతం ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని వాటి చుట్టుకొలతలతో విస్తీర్ణాన్ని లెక్కించాలని జగనన్న స్వచ్ఛ సంకల్పంపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని క్లాప్ మిత్ర వర్కర్లకు డైలీ హాజరు అయ్యేవిధంగా చూడాలని ఆమె వారికి సూచించారు. అలాగే పంచాయితీ అభివృద్ధిపై ప్రతి కార్యదర్శి ప్రత్యేక శ్రద్ధ చూపి అభివృద్ధికి పాటుపడాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి అనిల్‌కుమార్, పంచాయితీ కార్యదర్శిలు మనోహర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రమణ, వెంకటరాముడు, మనోహర్, సచివాలయ కార్యదర్శిలు మూర్తి, అశోక్, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ యాత్ర వ్యక్తికి సంఘీభావం



ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంపిడిఓ లక్ష్మీనారాయణ

కనగానపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని ఉద్దేశ్యంతో శ్రీకాకుళానికి చెందిన ప్రసాదు అనే దివ్యాంగుడు ట్రై సైకిల్ ద్వారా పాదయాత్ర చేస్తున్నాడు. పాదయాత్రలో భాగంగా బుధవారం మండల కేంద్రానికి చేరుకోగాని ఎంపిడిఓ లక్ష్మీనారాయణ ఆయనకు సంఘీభావం తెలియజేసి ప్రయాణ ఖర్చులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ సుధాకర్, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది జె.సుబ్రహ్మణ్యం, కెబి.నరేష్, సువర్ణ పంచాయితీ కార్యదర్శి మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ, టీడీపీ కార్యకర్తలపై కేసుల నమోదు

- తల్లిమడుగులలో పోలీస్‌పికెటింగ్ ఏర్పాటు

కనగానపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



గాయపడిన వైసీపీ కార్యకర్త బండి నారాయణస్వామి

మండలంలోని తలమడుగుల గ్రామంలో బుధవారం కురుబ శారదమ్మ ఇంటి వద్ద ఈడిగ వన్నూరప్ప అలియాస్ సద్దిబువ్వ, ఈడిగ వెంకటేషులు, ఈడిగ వన్నూరప్ప అలియాస్ కల్లు వన్నూరప్ప కిరాణా అంగళ్లు ఏర్పాటు చేసుకున్నారు. తమ ఇంటికి కిరాణా అంగళ్లతో ఇబ్బందికరంగా మారాయని వెంటనే వేరే చోటికి మార్చాలని కురుబ శారదమ్మ తెలిపినప్పటికీ మీది ఏమి చెల్లుబాటవుతుందని గ్రామంలో తెలుగుదేశం పార్టీ సర్పంచు ఈడిగ పెద్ద రామాంజినేయులు చెబితే వింటాము తప్ప ఎవరి మాట వినమని మీకు చేతనైంది చేసుకోండి అని బెదిరింపులకు దిగడంతో మా ఇంటి వద్ద అంగళ్లు నిర్మించుకోవడానికి మీకు ఏ హక్కు ఉందని శారదమ్మ భర్త బండి నారాయణస్వామి అనడంతో టిడిపి, వైసీపీ కార్యకర్తలు ఘర్షణ జరగడంతో శారదమ్మ, భర్త కురుబ నారాయణస్వామికు తీవ్ర గాయాలయ్యాయి. ఆయనను ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. రామగిరి సిఐ చిన్న గౌను, ఎస్సై హనుమంతరెడ్డి గ్రామానికి చేరుకుని వైసీపీకి చెందిన 13 మంది టిడిపి 14 మంది కార్యకర్తలపై కేసు నమోదు చేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పికెటింగ్ ఏర్పాటు చేసినట్లు ఎస్సై హనుమంతరెడ్డి తెలిపారు.

## ఓవర్‌హెడ్ ట్యాంకును పరిశీలించిన ఆర్‌డబ్ల్యూఎస్ జెఈ చైతన్య కుమార్‌రెడ్డి



వాటర్‌ట్యాంకును పరిశీలిస్తున్న అధికారులు

వార్త ప్రభావం

బొమ్మనహాళ్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని దేవగిరి గ్రామంలోగల ప్రభుత్వ పాఠశాల సమీపంలో దేవగిరి పాతూరు మంచి నీటి ట్యాంకు సంవత్సరం నుంచి నీరు పైకి ఎక్కడం లేదని ఈ నెల 16వ తేదిన ఓవర్‌హెడ్ ట్యాంకుకు నీరు అందించడని వార్త దిన పత్రికలో కథనాన్ని ప్రచురించడం జరిగిన విషయం పాఠకులకు విధితమే. పత్రికలో చూసిన అధికారులు వెంటనే స్పందించి ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ చైతన్యకుమార్‌రెడ్డి దేవగిరి గ్రామంలోని మంచి నీటి ట్యాంకును పరిశీలించి నివేదిక అందించాలని ఈఓపిఆర్‌డి విజయమ్మ ఆదేశించినట్లు తెలిపారు. వారి ఆదేశాల మేరకు అధికారులు వాటర్‌ట్యాంకును పరిశీలించి చిన్న చిన్న మరమ్మత్తులు చేయాల్సి ఉందని, ఈ నివేదిక ఎంపిడిఓ షకీలాబేగంతోపాటు, జిల్లా అధిరులకు నివేదిక పంపుతామని వారు తెలిపారు. ట్యాంకు మరమ్మత్తులు చేసి పాత దేవగిరి ప్రాంత ప్రజలకు తాగునీరు అందిస్తామవని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వర్క్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు, గ్రామ పంచాయితీ కార్యదర్శి పుల్లయ్యానాయుడు పాల్గొన్నారు.

## సకాలంలో విద్యుత్ బకాయిలు చెల్లించండి

బొమ్మనహాళ్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



విద్యుత్ బకాయిలు చెల్లిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని 19 పంచాయితీల పరిధిలో 43 లక్షల విద్యుత్ బకాయిలు ఉన్నాయని వ్యవసాయ పంపుసెట్లకు 19 లక్షలు, గృహాలకు సంబంధించిన బకాయిలు 28 లక్షలు ఉన్నాయని వారు తెలిపారు. లబ్దిదారులు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించాలని ఏఈ లక్ష్మీరెడ్డి మండలప్రజలకు విజ్ఞప్తి చేశారు. వారు విలేకర్లతో మాట్లాడుతూ.. రైతులు, గృహ వినియోగదారులు బకాయిలు చెల్లిస్తే కొత్త విద్యుత్ కనెక్షన్లు ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని, బకాయిలు చెల్లించి సంస్థను ఆదుకోవాలని వారు కోరారు. బుధవారం విద్యుత్ బకాయిల వసూళ్ల కోసం గోవిందవాడ, దర్గాహొన్నూరు గ్రామాల్లో ప్రత్యేక టీం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక టీం సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వేసవిని దృష్టిలో పెట్టుకుని చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రం ప్రారంభించిన తహశీల్దార్, తదితరులు

బత్తలపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ఎండవేడిమికి కార్యాలయానికి వచ్చే వారి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రంను ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ యుగేశ్వరీదేవి అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎండవేడిమిని భరిస్తూ వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే వారిని దృష్టిలో పెట్టుకుని చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. అవకాశమున్నవారు రహదారులలో పాదచారులు, ప్రయాణికులు, వాహనదారులకోసం చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదే విధంగా పక్షులు వేసవిలో నీరు దొరక్క అవస్థలు పడుతుంటాయని, వాటికి చిన్న టబ్బులో నీరు నింపి పెడితే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ హరిప్రసాదు, రీసర్వే డిప్యూటి తహశీల్దార్ సునీత, ఏఎస్‌ఓ శర్మ, విఆర్‌ఓలు గోవిందరాజులు, భరద్వాజబాబ, దామోదర్,మనోజ్, రవికాంత్‌రెడ్డి, నాగేంద్రకుమార్, నరసింహులు, ప్రసాద్, వైకాపా మండల కన్వీనర్ బయపరెడ్డి, సంద్రా రామక్రిష్ణ, ముసలప్ప, విఆర్‌ఏలు పాల్గొన్నారు.

## దృష్టిలోపాలను అధిగమించేందుకే కంటివెలుగు



కంటి అద్దాలను పంపిణి చేస్తున్న వైద్యాధికారి

బత్తలపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

విద్యార్ధులలోని దృష్టిలోప సంబంధిత సమస్యలను గుర్తించేందుకే ప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమం చేపట్టిందని వైద్యాధికారి గంగిరెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలతో పాటు మాల్యవంతం ఉన్నత పాఠశాల, నల్లబోయనపల్లి ఉన్నత పాఠశాలలోనూ విద్యార్థిని, విద్యార్థులకు కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమం కింద విద్యార్థులను పరీక్షించి అద్దాలు అవసరమైన వారిని గుర్తించి వారికి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కంటి సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా సక్రమంగా చదువుకోవాలనే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. అనంతరం బత్తలపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో 33మంది విద్యార్థినులకు, మాల్యవంతం పాఠశాలలో ఐదుగురు విద్యార్థులకు, నల్లబోయనపల్లి పాఠశాలలో ముగ్గురు విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ రాజశేఖర్, సూపరవైజర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు సోనిభాయి, సునీత, శ్రీదేవి, విహెచ్‌ఎస్ రాధమ్మ, ఎంపిహెచ్‌ఏ తిరుపాల్, ఆయా పాఠశాలల ప్రానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిన్నపాటి చిట్కాల అమలుతో అగ్నిప్రమాదాల నివారణ సాధ్యం

- అగ్నిమాపక అధికారి కె.పి.లింగమయ్య



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

గుంతకల్లు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

సదరు వీధులలోని నివాసిత ప్రాంతాలలోను, వివిద కార్యాలయాలలోను ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్న సమయంలో అప్రమత్తత అవశ్యమని, ముందస్తు చర్యలలో భాగంగా మనోధైర్యంతో కూడిన పలు చిన్నపాటి చిట్కాల పాటింపు అమలుతో అగ్ని ప్రమాదాల నివారణ సాధ్యమని గుంతకల్లు అగ్నిమాపక కేంద్రం అధికారి కె.పి.లింగమయ్య ఉద్ఘాటించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల ఉత్తర్వుల మేరకు బుధవారం అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని ఆయన తనతో పాటు సిబ్బంది పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల, ఓ ప్రైవేట్ వైద్యశాలలో అగ్నిప్రమాదాల నివారణ చర్యలపై చైతన్యపరిచే అవగాహన కార్యక్రమాల పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా వారు ఆయా ఆసుపత్రులలో విధులను నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బందితో పాటు వైద్యసేవలను పొందుతున్న పలువురు రోగులకు, వైద్యపరీక్షలకు విచ్చేసిన పలువురు రైతులకు తమతమ పరిసరాలలో చోటు చేసుకున్న అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన పలు అంశాల జాగ్రత్తలతో కూడిన సూచనలను, అలాగే ఆచరణలో చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఏదేని నివాసాలలో, సమీప ప్రాంతంలో జరుగు చిన్నపాటి అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్న సమయంలో భారతీయ పౌరుడిగా తప్పనిసరి పరిస్థితులో సాహస (డెమో) ప్రదర్శన తోడ్పాటు ఆవశ్యమని పిలుపునిచ్చారు. ఈక్రమంలో ప్రమాదాల నివారణ చర్యల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలలో భాగంగా చిన్నపాటి చిట్కాల అమలులో పాటించవలసిన నియమాల భద్రతలపై అవగాహన కల్పించారు. తదుపరి అగ్నిప్రమాదాల నివారణ చర్యల్లో వారు తమ విధులలో నిర్వహించబోవు చర్యలలో భాగంగా వారి వద్ద ఉన్న వివిద పరికరాల వినియోగంతో ప్రమాద నివారణతో పాటు ఆయా ప్రమాద సంఘటనల్లో క్షతగాత్రుల ప్రాణరక్షణకై చేపట్టే సాహస విన్యాసాల ప్రదర్శనతో స్థానికంగా చైతన్యం తెచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక అగ్నిమాపక సిబ్బందితో పాటు పలువురు వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి పలువురు టీడీపీలో చేరిక



పార్టీలో చేరిన వారికి కండువాకప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు సాకే సురేంద్ర కుటుంబం బుధవారం ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్నముష్టూరు గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు నెట్టం రాంబాబు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రేగటి నాగరాజు తదితరులు ఉన్నారు.

# రికార్డులన్నీ డిజిటల్ చేయాలి

## - కలెక్టర్ కార్యాలయం ఆవరణమంతా పరిశుభ్రంగా ఉండాలి - వాహనాలన్నీ సరైన పద్దతిలో పార్కింగ్ చేయాలి - కలెక్టరేట్‌లోని కార్యాలయాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి


కమాండ్ కంట్రోల్ రూమును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి


ట్రెజరీ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్


రెవెన్యూ భవన్‌లో అధికారుల పనితీరును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త
కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఖజానా శాఖ, కమాండ్ కంట్రోల్ రూము, రెవెన్యూశాఖ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖలు డిజిటలైజేషన్ దిశగా సాగాలన్నారు. పాత రికార్డులను డిజిటల్‌గా భద్రపరిచే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. కలెక్టరేట్ ఆవరణ మరింత శుభ్రంగా కపినించేందుకు సూచనలు చేశారు. ఎక్కడికక్కడ స్వచ్ఛ సంకల్పం చెత్త బుట్టలు ఏర్పాటు చేయాలన్నారు. వాహన పార్కింగ్ క్రమబద్దంగా ఉండేలా చూడాలన్నారు. స్ట్రాంగ్‌రూముల వద్ద భద్రతా ప్రమాణాల విషయంలో రాజీ వుండకూ డదన్నారు. మొత్తం కలెక్టరేట్ కార్యాలయాల నిర్వహణ మారుతున్న కాలానికి తగ్గట్టు వుండాలని, కలెక్టరేట్ ఆవరణలో పరిశుభ్రత వాతావరణం ప్రభవించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రిదేవి, ఏఓ విజయ లక్ష్మి, జిల్లా ఖజానా అధికారి సరళ విజయకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన మాజీ మంత్రి పరిటాల సునీత


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అంద చేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందచేస్తున్న రాప్తాడు నియోజకవర్గం టిడిపి కన్వీనర్లు, నాయకులు

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త
అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ ఎం.గౌతమిని బుధవారం మాజీ మంత్రి పరిటాల సునీత కలిసి పుష్పగుచ్ఛం అందచేసి అభినందనలు తెలియచేశారు. కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ చాంబర్‌లో రాప్తాడు నియోజకవర్గం కన్వీనర్లు, నాయకులతో పాటు కలిశారు. అనంతరం గతంలో అనంతపురం జిల్లాలో ఆర్డీ ఒగా పనిచేసిన అనుభవం వున్న మీకు జిల్లాలో వున్న సమస్య లను తెలియచేయాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాపై పూర్తి అవగాహనతో వున్న మీరు మరలా జిల్లా కలెక్టర్‌గా రావడం అభినందించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. సమస్యలు పరిష్కరించడంలో కృతనిశ్చయంతో పనిచేస్తారని మాకు నమ్మకం వుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అందుకు కలెక్టర్ కూడా సమస్యలు పరిష్కరించడంలో ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో వుంటానని మాజీ మంత్రి పరిటాల సునీతకు కలెక్టర్ హామి ఇచ్చారు.

# ఆమిద్యాల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం

## - హాజరైన పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి - ఇంటింటికీ వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ సమస్యలపై ఆరా


బ్రోచర్లను పంపిణీ చేస్తున్న ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి


సమస్యలను తెలుసు కొంటున్న ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త
మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమానికి అనంతపురం పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి హాజరయ్యారు. ఎంపీ, మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకోగానే స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయ కులు వారిని డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికి సత్కరించారు. వారు అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం గడిచిన నాలుగున్నరేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లను వివరిస్తూ వ్యక్తిగత లబ్దిని వివరించే బ్రోచర్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి సమస్యలపై ఆరాతీసి వాటి పరిష్కా రానికి అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు లాంటివన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 98శాతం అమలు చేసిన ప్రభుత్వం బహుష దేశంలో మరొక లేదన్నారు. మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్, ఎంపీడీఓ చంద్ర మౌళి, సర్పంచ్ శ్రీరాములు, ఉప సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీపీ చందా చంద్ర మ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, పీఏసీఎస్ ఛైర్మెన్ బి.తేజోనాథ్, ఎంపీటీసీ ఓబయ్య, రామాంజినేయులు, నాయకులు బి.రాజేష్, మూలగిరి పల్లి ఓబన్న, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కె.గోవిందు, పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మెన్ వెంకటేశులు, మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మెన్ బి.సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

## - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం


పథకాలు తెలుపు తున్న ఎమ్మెల్యే

గోరంట్ల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త
ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హత వున్న ప్రతి ఒక్కరికి అందించాలన్న లక్ష్యంతో జగనన్న ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. మండలంలోని వడిగేపల్లి గ్రామ పంచాయతీలో బుధవారం మండల వైస్‌ఎంపిపి నాగభూ షణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో పాటు హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, ఎంఎల్‌సి మంగమ్మల అధ్యక్షతన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి శాలువాలు, పూలమాలలతో సత్కరిస్తూ మంగళహారతు లను స్వాగతం పలికారు. ముందుగా హిందూపురం పార్లమెంట్ సభ్యు లు నిధులు 41 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు శిలాఫల కాన్ని వారు ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జరుపుకుంటున్న సరస్వతిపూజ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, సెంట్రల బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, సచివాలయం మండల కన్వీనర్ నరసింహారెడ్డి (సమర), ఎంపిపి ప్రమీలమూర్తి, మాజీ ఏపి ఎన్‌జిఓ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, సర్పంచులు సరోజా నాగేనా యక్, అశ్వర్థరెడ్డి, ఆంజనేయులు, శ్రీరాములు, ఆది, గంగప్ప, వినోద్‌కు మార్, పద్మనాభరెడ్డి, పాటూరి లక్ష్మీరెడ్డి, రామాంజినే యరెడ్డి, నాగభూ షణంరెడ్డి, అశ్వర్థరెడ్డి, నరసింహారెడ్డి, మైలారప్ప, ఎంపిడిఓ రఘునాథగుప్తా, తహశీల్దార్ రంగనా యకులు, మండల అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, వడిగేపల్లి గ్రామ ప్రజలు, గోరంట్ల మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్బవతులు,రక్తహీనత కలిగిన మహిళలకు పోకాహారం తప్పక అందించాలి

## - వడదెబ్బ తగలకుండా అవగాహన కలిగించాలి, కలెక్టర్ ఎమ్.గౌతమి.


అంగన్‌వాడి కేంద్రంలోని గర్బవతులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎమ్.గౌతమి


కోడిగుడ్లను పరిశీలిస్తున్న కలెక్టర్

అనంతపురం రూరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:
అంగన్‌వాడి కేంద్రాల పరిధిలోని గర్బవతులు,రక్తహీనత కలిగిన మహిళ లకు పోషకాహారం తప్పక అందించాలని కలెక్టర్ ఎమ్.గౌతమి అధికారులను ఆదేశించారు. బుధవారం అనంత రూరల్ మండలం ఆకుతో టపల్లి గ్రామం లోని అంగన్‌వాడి కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్బంగా అంగ న్‌వాడి కేంద్రంలోని పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అక్కడి సూపర్ వైజర్‌తో వివిరాలు ఆరా తీశారు. అంగన్ వాడి కేంద్రం పరిధి లో ఎంతమంది గర్బవతులు రక్తహీనత కలిగి ఉన్నారో వారి వివిరాలను అడి గి తెలుసుకున్నారు. వారంతా తప్పని సరిగా అంగన్‌వాడి కేంద్రానికి విచ్చేసి అక్కడే భోంచేసి వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు అలా రాని వారి నికి వారి ఇంటీవద్దకు క్యారీర్ పంపించాలన్నారు. గర్బవతులు, బాలింత లు, రక్తహీ నత కలిగిన మహిళల ఆరోగ్య స్థితి గతులను ఏఎన్‌ఎంలు విధిగా పర్యవేకిం చాలన్నారు. అక్కడే ఉన్న గర్బవతులతో అంగన్‌వాడి కేంద్ర దంలోనే భోజనం చేస్తున్నారా,ఐరన్ మాత్రలు సకాలంలో వేసుకుంటున్నారా లేదా అని ఆరా తీశారు.గర్బవతులు సంపూర్ణ పోకాహారం తీసుకుంటే ఎలాంటీ రకతహీనత లేకుండా ఆరోగ్యంతో పాటు వారికి పుట్టబోయే బిడ్డ కూడా ఆంరోగ్యంగా జన్మిస్తారని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రంలో బరువు తక్కువ ఉన్న పిల్లల వివరాలను పరిశీలించి వారు బరువు పెరిగేందుకు తగుచర్యలు తీసు కోవాల న్నారు.వేసవి కాలం కాబ్బటీ ఎండలు ఎక్కువగా ఉంటాయని అంగన్ వాడి కేంద్రంలోని పిల్లకు వడదెబ్బ తగలకుండా చూడాలన్నారు. పిల్లలు అం గన్ వాడి కేంద్రం నుంచి ఇంటీకి వెళ్లిన తరువాత ఎండలో తిరగకుండా సాయ ంత్రం తరువాత ఆడుకోవాలని, ప్రతిరోజు విధిగా పిల్లలకు తెలపాలన్నారు. పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా పిల్లలను ఎండలో తిరగనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్ వాడి సూపర్‌వైజర్లు అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడి కేంద్రంలోని వైఎస్సార్ సంపూర్ణ పోణకిట్‌లోని వస్తువులను పరిశీలించారు. అక్కడే ఉంచిన బియ్యం, పప్పు,నూనె,కోడి గుడ్లను పరిశీలించారు. గర్బవతులకు, పిల్లలకు అందించేందుకు సిద్దంగా ఉన్న ఆహారాన్ని పరిశీలించి అనంతరం కలెక్టర్ ఎమ్.గౌతమి పిల్లలకు చాక్లెట్లను పింపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ భాస్కర్‌రెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఆర్‌డిఓ మధుసూధన్, తహాశీల్దార్ శ్రీధరమూర్తి, ఎంపిడిఓ బాబాఫక్ర ద్దీన్, సర్పంచ్ గురుప్రసాద్, ఎంపిటిసి సోమశేఖ ర్‌రెడ్డి,పంచాయితీ కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సేవాతత్వానికి ప్రతీక రంజాన్ మాసం

## - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి


రంజాన్‌తోఫా పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త
సేవా తత్వానికి ప్రతీక రంజాన్ మాసమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 16వ డివిజన్ కన్వీనర్ సుఖేష్ ఆధ్వర్యంలో బుధవారం రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హాజరై పేదలకు రంజాన్‌తోఫాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. పేద ముస్లింలు కూడా సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకోవాలన్న సంకల్పంతో ప్రతియేటా సుఖేష్ ఆధ్వర్యంలో రంజాన్‌తోఫా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. రహమత్ నగర్ ప్రాంతంలో గతంలో మాటిచ్చిన మేరకు రోడ్లు, డ్రైనేజీలు అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. పేదలందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేశామని గుర్తు చేశారు. రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చేపడుతామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వైసీపీ సీనియర్‌నేత అనంత చంద్రారెడ్డి, బిసి విభాగం జోనల్ అధ్యక్షులు రమేష్‌గౌడ్, యువజన విభాగం నగరాధ్యక్షులు వాసగిరి నాగ్, కార్పొరేటర్లు అనిల్‌కుమార్‌రెడ్డి, అబు సాలెహ్, శ్రీనివాసులు, ఇషాక్, నాయకులు కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, నిహార్‌రెడ్డి, రామచంద్ర, వడ్డేగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడకండి అండగా ఉంటా - రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన యువకుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దుద్దుకుంట


బాధిత కుటుంబాన్ని ఓదార్చుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :
అధైర్యపడకండి అండగా ఉంటానని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి భాదిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. మండలంలోని కొక్కంటి పల్లి గ్రామానికి చెందిన బషీర్ ఈ నెల 8న సున్నంపల్లి వద్ద కుక్క అడ్డురావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి తీవ్రంగా గాయపడిన విషయం పాఠకులకు విదితమే. గాయపడ్డ బషీర్(38) అనంతపురంలోని సవేరా అసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మృతుని స్వగ్రామానికి చేరుకుని భాతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సోకసముద్రంలో ఉన్న బషీర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని భగవంతున్ని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బషీర్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అన్నారు. పార్టీ, తాను అండగా ఉంటానని ప్రభుత్వం నుండే అందే సాయాన్ని త్వరగా అందేలా కృషి చేస్తానన్నారు. బషీర్ కుటుంబానికి ఎటువంటి కష్టం వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని నాయకులకు తెలిపారు. ఎమ్మెల్యే వెంట వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలి : జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి


ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎమ్.గౌతమి


సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎమ్.గౌతమి

అనంతపురం రూరల్,ఏప్రిల్ 19 ప్రభాతవార్త:
సచివాలయ ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వర్తి ంచాలని జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి ఆదేశించారు. బుధవారం అనంత రూరల్ మండలం ఆకుతోటపల్లి గ్రామంలోని సచివాల యాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్బంగా గ్రామ సచివాల యం ఉద్యోగులు నిర్వహిస్తున్న విధులను గురించి అడిగి తెలుసు కుని తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచిం చారు. అనంతరం అక్కడి రిజిస్టర్లను పరిశీలించి స్పందన కార్యక్రమంలో స్వీకరించే అర్జీలను ఎప్పటీకప్పుడు సకాలంలో పరిష్కరించాలని అదేశిం చారు.ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిన దృష్ట్యా డాక్టర్ పేరు,పోన్ నెంబరు విధిగా ప్రతి గ్రామ సచివాలయాల్లో ప్రదర్శించేలా చూడాలన్నారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా ఉపాధి హామి కూలీలకు గ్రామ సమీపంలో ఉపాధి పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.తమకు ఇంకా బిల్లులు అందలేదని ఉపాధి హామి కూలీలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా డ్వామా పీడితో మాట్లాడి బిల్లులు చెల్లించేలా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉ పాధి హామి పనులు జరిగే చోట తాగునీరు,ఓఆర్‌ఎస్ ప్యాకెట్స్ అందు బా టులో ఉంచాలన్నారు. .ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈ ఓ భాస్కర్‌రెడ్డి, ఆర్‌డిఓ మధుసూధన్,తహాశీల్దార్ శ్రీధర మూర్తి,ఎంపిడిఓ బాబాఫక ్రుద్దీన్,సర్పంచ్ గురుప్రసాద్,ఎంపిటిసి సోమశేఖర్‌రెడ్డి,పంచాయితీ కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మొలకతాళ్లలో పర్యటించిన జె.సి అశ్మిత్‌రెడ్డి


జె.సి అశ్మిత్‌రెడ్డికి కానుక అంద చేస్తున్న అభిమాని

పెద్దవడుగూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త
మండలంలోని మొలకతాళ్ల గ్రామంలో తెలుగుదేశంపార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి బుధవారం పర్యటించారు. ఈ సందర్బంగా ఆయన గ్రామంలో ఇంటింటికి వెళుతూ ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన గ్రామస్తులకు తెలియచేశారు. జె.సి అశ్మిత్‌రెడ్డి తమ గ్రామానికి వస్తున్నాడని తెలుసుకున్న ఓ అభిమాని జె.సి అశ్మిత్‌రెడ్డికి బహుమతి అందచేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. జె.సి వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# రాప్తాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

రాప్తాడు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త
రాప్తాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం ఉదయం పిహెచ్‌సిని తనిఖీ చేస్తూ అక్కడ విభాగాలన్నింటినీ పరిశీలించారు. పిహెచ్‌సి భవనాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రసవాలు ఇక్కడే చేపడుతున్నారా అని అక్కడ డాక్టర్‌ను ప్రశ్నింగా సాధారణ ప్రసవాలను ఇక్కడ చేస్తున్నామని ఏదైనా క్రిటిక్ కేసులు ఉంటే వాటినిజిల్లా ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అక్కడు ఉన్న గర్భిణీతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ సిబ్బంది మీ ఇంటికి వస్తున్నారా అని అడగగా ఆమె వస్తున్నారని సమాధానం ఇచ్చారు. ఆరోగ్యపరంగా ఏదైనా ఇబ్బందులు ఉంటే ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ ఫోన్ నెంబర్ తీసుకుని మాట్లాడాలని ఆమెకు సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డిఓ మధుసూదన్, ఇన్‌చార్జ్ తహశీల్దారు లక్ష్మినరసింహా, ఎంపిడిఓ సాల్మన్, డా.శ్రావణి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.